ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -328 పేజీలు - 04 వెల - 06/- సోమవారం 3 మార్చి 2025


# సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్



**గతంలో అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారని ఆయనపై ఆరోపణలు**

**సిసోడియా నేతృత్వంలో విచారణ జరిపించిన ప్రభుత్వం**

**రఘురామకృష్ణరాజును వేధించిన ఘటనలోనూ సునీల్ కుమార్ పాత్ర**

అమరావతిమార్చి 2( రిపబ్లిక్ న్యూస్) :
ఆంధ్రప్రదేశ్ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారని తేలడంతో సునీల్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించిన సమయంలో ఆయన ముందస్తు అనుమతి లేకుండా విదేశీ పర్యటనలు చేశారని ఆరోపణలు వచ్చాయి. జార్జియాకు వెళ్లినపుడు మాత్రమే పర్మిషన్ తీసుకున్నారని, స్వీడన్ యూకే, యూఏఈ సహా పలు దేశాల పర్యటనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి పొందలేదని సమాచారం. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సిసోడియా నేతృత్వంలోని కమిటీతో విచారణ జరిపించింది.విచారణలో కోడ్ ఆఫ్ కండక్ట్ కు విరుద్ధంగా ప్రవర్తించారని కమిటీ తేల్చింది. మిగతాది 2లో...

# పోసాని కేసులో సజ్జలకు ఉచ్చు ?



**ముందస్తు బెయిలు కోసం హైకోర్టుకు సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డి**

**వారిద్దరు ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే నడుచుకున్నానని పోసాని వాంగ్మూలం**


**దీని ఆధారంగా సజ్జల, భార్గవరెడ్డిని అరెస్ట్ చేసే అవకాశం**

అమరావతిమార్చి 2( రిపబ్లిక్ న్యూస్) :
తాము అమాయకులమని, ముందస్తు బెయిలు ఇవ్వాలని కోర్టును ఆశ్రయించిన తండ్రీకొడుకులు వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి ముందస్తు బెయిలు కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. సినీ నటుడు పోసాని కృష్ణ మురళి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిని అరెస్ట్ చేసే అవకాశం ఉండటంతో ముందస్తు బెయిలు కోసం వారు పిటిషన్ పెట్టుకున్నారు
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వారి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్ట్ అయిన పోసాని.. పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించారు. వైసీపీ నేత, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు, వైసీపీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే తాను ప్రెస్‌మీట్లలలో, సోషల్ మీడియాలో వారిని బూతులు తిట్టానని, విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడానంటూ వాంగ్మూలం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వారిద్దరినీ అరెస్ట్ చేసే అవకాశం ఉండటంతో మిగతాది 2లో...



# ‘ఎమ్మెల్సీ’ ఓట్ల లెక్కింపు నేడే

- ఒక ఉపాధ్యాయ, 2 గ్రాడ్యుయేట్ స్థానాలకు
- గత నెల 27న పోలింగ్
- ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం
- మొదటి ప్రాధాన్య ఓటుతో నెగ్గకపోతే ఎలిమినేషన్
- తదుపరి ప్రాధాన్య ఓటు మేరకు విజేతను ప్రకటించనున్న అధికారులు
- ప్రక్రియ పూర్తికి సుదీర్ఘ సమయం.. షిఫ్టుల వారీగా లెక్కింపు సిబ్బంది సిద్ధం



2లో

# ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్

**: మంత్రి నారా లోకేశ్**

**లీప్ అమలుపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష**

**గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం**

**మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శాసనసభ్యులతో వర్క్ షాపు**




అమరావతిమార్చి 2( రిపబ్లిక్ న్యూస్) :
దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో నిన్న ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీవో 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈ నెల 3వ తేదీన శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పీజీ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, కేపీఎంజీ ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

# దిగువ కోర్టుల తీరుపై మరోసారి అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు

**అలహాబాద్ హైకోర్టు తీర్పును తప్పుబట్టిన సుప్రీంకోర్టు**

**ఒక వ్యక్తి విడుదలైన తర్వాత బెయిల్ దరఖాస్తుకు విలువ ఉండదు**



హైకోర్టుల తీరుపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి అసహనం వ్యక్తం చేసింది. తాము ఎన్నిసార్లు చెబుతున్నా, కోర్టులు అధికార పరిధిని దాటుతున్నాయని, ఇది సరైన విధానం కాదని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక కేసులో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కేసులో ప్రతివాదిని జిల్లా కోర్టు విడుదల చేసిన తర్వాత ఆ విషయం తెలిసి కూడా హైకోర్టు అతని పెండింగ్ బెయిల్ దరఖాస్తుపై విచారణ జరిపిందని, ఒకసారి వ్యక్తి విడుదలైన తర్వాత బెయిల్ దరఖాస్తుకు విలువ లేదని పేర్కొంది. దాన్ని కొట్టివేయాలని, కోర్టు జోక్యం చేసుకొని అందులో తప్పొప్పులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయకూడదని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం పేర్కొంది.

# రూ.255 కోట్లతో బీసీ మహిళలకు స్వయంఉపాధి

- లక్ష మందికి కుట్టు శిక్షణ
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ప్రారంభం
- శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ



2లో

# ఇది ఒక విపత్తు... అందరం సానుభూతి ప్రకటించాల్సిన సమయం: సీఎం రేవంత్ రెడ్డి

**ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం...**

**8 మంది గల్లంతు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**


**టన్నెల్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి**



ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలను పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది ఒక విపత్తు... అందరం కలిసి సానుభూతి ప్రకటించాల్సిన సమయం అని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో చిక్కుకుపోయిన 8 మంది కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులను హెలికాప్టర్ లో హుటాహుటీన అక్కడికి పంపానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి నిమిషం సమీక్షిస్తూనే ఉన్నానని, ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని తెలిపారు. సహాయక చర్యల్లో 11 కేంద్ర, రాష్ట్ర సంస్థలు పాలుపంచుకుంటున్నాయని వివరించారు. కాగా, గతంలో దేవాదుల వద్ద ప్రమాదం జరిగితే తొమ్మిదేళ్లయినా ఆ ఐదుగురి మృతదేహాలు లభ్యం కాలేదని రేవంత్ రెడ్డి వివరించారు.

# రూ. 15 కోట్లు గంగపాలు

- నగర సుందరీకరణ పేరుతో భారీ ఖర్చు
- అడుగడుగునా నిర్వహణ లోపం
- నగరపాలక సంస్థ అధికారుల మాయాజాలం




4లో

# సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)
దీంతో ఐపీఎస్ ఆఫీసర్ సునీల్ కుమార్ ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విదేశీ పర్యటనలతో పాటు సునీల్ కుమార్ పై పలు ఇతరత్రా ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా వ్యవహరిస్తున్న రఘురామకృష్ణరాజును కస్టడీలో వేధింపులకు గురిచేసిన ఘటనలోనూ సునీల్ కుమార్ పాత్ర ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా, గతంలోనూ పీవీ సునీల్ కుమార్ పలు అరాచకాలకు పాల్పడ్డారని, చాలా మందిని నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించేలా దగ్గరుండి అధికారులను ఆదేశించారని ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థిని జి. శ్రీలేఖ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**కర్నూలు, ప్రతినిధి మార్చి 02(రిపబ్లిక్ న్యూస్)**
ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థిని జి. శ్రీలేఖ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ను ప్రకటించిందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు..సి.బెళగల్ మండలం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖ పై చెట్టు విరిగి పడడంతో గాయాల పాలు కాగా వెంటనే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో చేర్పించి, విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, అయితే దురదృష్ట వశాత్తూ విద్యార్థిని శ్రీలేఖ ఆదివారం ఉదయం మృతి చెందిందని కలెక్టర్ తెలిపారు..ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం వెంటనే స్పందించి మృతి చెందిన విద్యార్థిని జి. శ్రీలేఖ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ను ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థిని జి. శ్రీలేఖ మృతి దురదృష్టకరం అని కలెక్టర్ తన విచారాన్ని వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు..
భవిష్యత్తులో పాఠశాలల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు.

# వలస కూలీలపై ప్రేమ ఉంటే మాటలు కాకుండా చేతుల్లో చూపించండి

## : కె.వి.నారాయణ డిమాండ్



కర్నూలు ప్రతినిధి మార్చి 02 (రిపబ్లిక్ న్యూస్,)
కర్నూలు జిల్లాకు మంత్రి లోకేష్ నిన్న మంత్రాలయం పర్యటనకు వచ్చిన సందర్భంగా వలస కూలీలను ఆదుకుంటామని ప్రకటన చేశారు, అది చేతుల్లో కాకుండా ఆచరణలో చూపించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ డిమాండ్ చేశారు. మంత్రి లోకేష్ నిన్న మంత్రాలయం పర్యటన వచ్చిన సందర్భంగా కర్నూలు జిల్లాలో వలసలు ఎక్కువగా ఉన్నాయి వలస కూలీలను ఆదుకుంటామని చెప్పేసి ప్రకటన చేశారు ఆ ప్రకటన స్వాగతిస్తున్నామని, అలాగే జిల్లాలో ఇప్పటికే దాదాపు 5 లక్షల మంది వలసలు వెళ్లారు వాళ్లను వలసలు ఆపేందుకు ఇప్పటివరకు ఏం ప్రయత్నం చేశారో మంత్రిగారు చెప్పింటే బాగుండేదని ఆయన విమర్శించారు, అలాగే ఇప్పటికే పని చేసిన వ్యవసాయ కూలీలకు 8 వారాలుగా వేతనాలు రావడం లేదు, వంద రోజులు పని దినాలు పూర్తయిన కుటుంబాలకు అదనంగా పని దినాలు పెంచుతామని ప్రకటన చేశారు కానీ నేటికీ అమలు కావడం లేదని ఆయన విమర్శించారు, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వలస కూలీల ఉపాధి హామీ పథకం గురించి మరిచిపోయాడని, ఆయన ధ్యానంలో నుండి బయటకు వస్తే ప్రజల బాధలు తెలుస్తాయని, ధ్యానంలోనేతకు కనిపించడం లేదని, లేదా పేదలకు పని చేయడం చేతకాకపోతే, మరొకరికి ఆ పదవి అప్పజెప్పి పేదలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు. వలస నివారణ కోసం జిల్లాల సాగునీటి ప్రాజెక్టుల గురించి కనీసం బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకపోవడంతో, ప్రాజెక్టు ఎలా పూర్తి చేస్తారు, ప్రాజెక్టులు పూర్తి అయితే వలసలు నివారించవచ్చు, ప్రాజెక్టులకు నిధులు లేకపోతే, వీళ్ళు ఏ రకంగా వలసిన నివారిస్తారో అర్థం కావడం లేదని, అలాగే పనిచేసిన కూలీలకు వేతనాలు ఇప్పించి, అదనంగా పనిదినాలు కల్పింస్తే తక్షణం వలసలు అరికట్టొచ్చని ఆ మాత్రం అవగాహన లేకుండా మంత్రి లోకేష్ గారు మాట్లాడారు విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు, ఇప్పటికైనా కూటమి నేతలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చిఅదనంగా పనిదినాలు కల్పించేందుకు కృషి చేయాలని, పెండింగ్ వేతనాలు ఇప్పించేందుకు కృషి చేయాలని, ఆయన డిమాండ్ చేశారు, ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా వలస కూలీలను వ్యవసాయ కూలీలను ఏకం చేసి పోరాటం చేపట్టబోతున్నామని ఆయన అన్నారు.

# జిల్లాలో పలు ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

### అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు

### సరైన దృవపత్రాలు లేని సుమారు 35 వాహనాలు 10 క్వాటర్ బాటిల్లు సీజ్







నంద్యాల క్రైం, మార్చి 2, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఇన్ఛార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పర్యవేక్షణలో నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి జిల్లాలోని అన్నీ సబ్ డివిజన్ లలో ఎన్.రాచర్ల, కొలిమిగుండ్ల, సంజామల, రుద్రవరం, పాణ్యం, బ్రాహ్మణకొట్కూర్ మొదలగు పోలీసు స్టేషన్ పరిదిలలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు అదికారులు ఆధ్వర్యంలో పైన తెల్పిన ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో వారివారి పోలీసు స్టేషన్ క్యూ.ఆర్.టీ సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి ఆదివారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో సరైన దృవపత్రాలు లేని సుమారు 34 మోటార్ సైకిలను, 01 ఆటో , 10 క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు కార్డెన్ సెర్చ్ చేసిన గ్రామాలలో గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. ఈ విధంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ చేయడం వలన పట్టణాలలో గ్రామాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉంటాయని నేరాలు చేసిన వారిని పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరని ప్రజలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# ఇండస్ ఆసుపత్రి లో కిడ్నీ విభాగం ప్రారంభం

### . ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ

### - మూత్ర పిండాల సర్జన్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఇండస్ కిడ్నీ నూతన విభాగం.





నంద్యాల మార్చి 2( రిపబ్లిక్ న్యూస్) :
నంద్యాల శ్రీనివాస్ నగర్ సెంటర్ లో నిర్వహిస్తున్న ఇండస్ హార్ట్ ఆసుపత్రిలో యురాలజీ సర్జన్ డాక్టర్ రమేష్, గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ రజని దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన మూత్రపిండ శస్త్ర చికిత్సల విభాగాన్ని ఆదివారం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ప్రారంభించారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర పిపీడబ్ల్యూ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ హరినాథ్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర శాఖ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ కన్సల్టేషన్ రూమ్, ఓ పి డి, ఆపరేషన్ థియేటర్, పోస్ట్ ఆపరేటివ్ రికవరీ వార్డు తదితర విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ రమేష్ గత ఏడు సంవత్సరాలుగా నంద్యాలలో శాంతిరాం ఆసుపత్రిలో మూత్రపిండ శస్త్ర చికిత్సల వైద్య సేవలు అందించిన అనుభవం తో ఇప్పుడు ఇండస్ ఆసుపత్రిలో యూరాలజీ (మూత్రపిండ) శస్త్ర చికిత్సల విభాగం ప్రారంభించడం అభినందనీయమన్నారు. డాక్టర్ రమేష్ మంచి నైపుణ్యం గల వైద్యులని, ఉత్తమ వైద్య సేవలు అందిస్తారని అన్నారు. నంద్యాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంద్యాలలో పలువురు స్పెషాలిటీ,సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు వివిధ ఆసుపత్రులలో అందుబాటులోకి వచ్చాయని, గతంలో లాగా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాల లోనే చికిత్సలు పొందవచ్చని అన్నారు.
డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మూత్ర పిండాలు, మూత్రాశయం,మూత్ర నాళాల శస్త్ర చికిత్సలు,పిల్లలు కలగని మగ వారికి అవసరమైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ కార్తీకి,డాక్టర్ భార్గవర్ధన రెడ్డి,డాక్టర్ జహంగీర్,డాక్టర్ కృష్ణ చైతన్య, కోటి శ్రీనివాస్ డాక్టర్ లలిత, డాక్టర్ హరిత, అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు ప్రతినిధి మార్చి 02(రిపబ్లిక్ న్యూస్)
క్యాన్సర్ మహమ్మారి పట్ల మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష పాప్స్మియర్ టెస్ట్ కు అధిక సంఖ్యలో మహిళలు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంప్రహెన్సువ్ క్యాన్సర్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ నిహారిక, మెప్మా పిడి నాగ శివ లీల, డి.ఎస్.పి మెహబూబ్ భాష, రిటర్డ్ ఇ.ఇ.నరసింహా రెడ్డిలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నాడు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో విశ్వభారతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ యందు మహిళల అధిక సంఖ్యలో పాల్గొని 70 మందికి పైగా కాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష "ప్యాప్ స్మియర్" టెస్ట్ చేయించుకున్నారని 120 మంది ల్యాబ్ పరీక్షలు, 80 మంది ఇ.సి.జి,2%ణ%. ఇకో, మొత్తం 300 మంది క్యాంప్ యందు సేవలు అందుకోవాడానికి రావడం అన్నది మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నారు అనడానికి నిదర్శనమని ముఖ్య అతిథిగా విచ్చేసిన అతిథులు కొనియాడారు. మానవతా మహిళా విభాగం కన్వీనర్ యాని ప్రతాప్ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళల కొరకు నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఇంత పెద్ద ఎత్తున స్పందన రావడం చాలా సంతోషమని సహకారం అందించిన విశ్వభారతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ కాంతా రెడ్డి గారికి వారి వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. మానవత కన్వీనర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మానవత మహిళా విభాగం తలపెట్టిన ప్రతీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తాలమాలజీ, జనరల్ మెడిసిన్, విభాగపు వైద్యులు క్యాంపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు అపర్ణ, పద్మ, గైనకాలజి ప్రొఫెసర్ డాక్టర్ అనిత, డా . కార్తీక, చంద్రకళ, పోలీసు లక్ష్మి, ఉషారాణి,లక్ష్మీ సాంబ, మంజుల,సరోజ, అనిత, ఉమ శివారెడ్డి,లీల శోభన్ బాబు యుగంధర్, హరికిషన్, రమణ, సుబ్బారెడ్డి, మీనాక్షి రెడ్డి, ప్రతాప్,బాల కృష్ణా రెడ్డి, స్పందన సురేష్ తదితరులు పాల్గొన్నారు. మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష పాప్స్మియర్ టెస్ట్ కు అధిక సంఖ్యలో



మహిళలు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంప్రహెన్సువ్ క్యాన్సర్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ నిహారిక, మెప్మా పిడి నాగ శివ లీల, డి.ఎస్.పి మెహబూబ్ భాష, రిటర్డ్ ఇ.ఇ.నరసింహా రెడ్డిలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నాడు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో విశ్వభారతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ యందు మహిళల అధిక సంఖ్యలో పాల్గొని 70 మందికి పైగా కాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష "ప్యాప్ స్మియర్" టెస్ట్ చేయించుకున్నారని 120 మంది ల్యాబ్ పరీక్షలు, 80 మంది ఇ.సి.జి,2%ణ%. ఇకో, మొత్తం 300 మంది క్యాంప్ యందు సేవలు అందుకోవాడానికి రావడం అన్నది మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నారు అనడానికి నిదర్శనమని ముఖ్య అతిథిగా విచ్చేసిన అతిధులు కొనియాడారు. మానవతా మహిళా విభాగం కన్వీనర్ యాని ప్రతాప్ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళల కొరకు నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఇంత పెద్ద ఎత్తున స్పందన రావడం చాలా సంతోషమని సహకారం అందించిన విశ్వభారతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ కాంతా రెడ్డి గారికి వారి వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. మానవత కన్వీనర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మానవత మహిళా విభాగం తలపెట్టిన ప్రతీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తాలమాలజీ, జనరల్ మెడిసిన్, విభాగపు వైద్యులు క్యాంపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు అపర్ణ, పద్మ, గైనకాలజి ప్రొఫెసర్ డాక్టర్ అనిత, డా . కార్తీక, చంద్రకళ, పోలీసు లక్ష్మి, ఉషారాణి,లక్ష్మీ సాంబ, మంజుల,సరోజ, అనిత, ఉమ శివారెడ్డి,లీల శోభన్ బాబు యుగంధర్, హరికిషన్, రమణ, సుబ్బారెడ్డి, మీనాక్షి రెడ్డి, ప్రతాప్,బాల కృష్ణా రెడ్డి, స్పందన సురేష్ తదితరులు పాల్గొన్నారు. అప్రమత్తంగా ఉండాలని క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష పాప్స్మియర్ టెస్ట్ కు అధిక సంఖ్యలో మహిళలు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంప్రహెన్సువ్ క్యాన్సర్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ నిహారిక, మెప్మా పిడి నాగ శివ లీల, డి.ఎస్.పి మెహబూబ్ భాష, రిటర్డ్ ఇ.ఇ.నరసింహా రెడ్డిలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నాడు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో విశ్వభారతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ యందు మహిళల అధిక సంఖ్యలో పాల్గొని 70 మందికి పైగా కాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష "ప్యాప్ స్మియర్" టెస్ట్ చేయించుకున్నారని 120 మంది ల్యాబ్ పరీక్షలు, 80 మంది ఇ.సి.జి,2%ణ%. ఇకో, మొత్తం 300 మంది క్యాంప్ యందు సేవలు అందుకోవాడానికి రావడం అన్నది మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నారు అనడానికి నిదర్శనమని ముఖ్య అతిథిగా విచ్చేసిన అతిధులు కొనియాడారు. మానవతా మహిళా విభాగం కన్వీనర్ యాని ప్రతాప్ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళల కొరకు నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఇంత పెద్ద ఎత్తున స్పందన రావడం చాలా సంతోషమని సహకారం అందించిన విశ్వభారతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ కాంతా రెడ్డి గారికి వారి వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. మానవత కన్వీనర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మానవత మహిళా విభాగం తలపెట్టిన ప్రతీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తాలమాలజీ, జనరల్ మెడిసిన్, విభాగపు వైద్యులు క్యాంపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు అపర్ణ, పద్మ, గైనకాలజి ప్రొఫెసర్ డాక్టర్ అనిత, డా . కార్తీక, చంద్రకళ, పోలీసు లక్ష్మి, ఉషారాణి,లక్ష్మీ సాంబ, మంజుల,సరోజ, అనిత, ఉమ శివారెడ్డి,లీల శోభన్ బాబు యుగంధర్, హరికిషన్, రమణ, సుబ్బారెడ్డి, మీనాక్షి రెడ్డి, ప్రతాప్,బాల కృష్ణా రెడ్డి, స్పందన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోసాని కేసులో సజ్జలకు ఉచ్చు ?

(మొదటి పేజీ తరువాయి)ముందస్తు బెయిలు కోసం పిటిషన్ పెట్టుకున్నారు.
అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేస్తారన్న ఆందోళన ఉందని, ముందస్తు బెయిలు ఇవ్వాలని సజ్జల, భార్గవరెడ్డి ఆ పిటిషన్‌లో కోరారు. తాము అమాయకులమని, తమను అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోసాని తమ పేర్లను వాంగ్మూలంలో చెప్పారని, అది తప్పు ఇందులో తమ పాత్ర ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవన్నారు. రాజకీయ ప్రతీకారంతో తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గుంటూరు జిల్లాలో, పులివెందులలో తమకు శాశ్వత నివాసాలు ఉన్నాయని, తప్పించుకుపోయే ప్రశ్నే లేదని, అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతామని అన్నారు. కాబట్టి తమను ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని ఆ పిటిషన్‌లో వారు అభ్యర్థించారు.

# 'ఎమ్మెల్సీ' ఓట్ల లెక్కింపు నేడే

అమరావతిమార్చి 2( రిపబ్లిక్ న్యూస్) : రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్, ఒక ఉపాధ్యాయ శాసన మండలి స్థానాలకు గత నెల 27న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలతోపాటు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. రెండు పట్టభద్రుల స్థానాల్లో టీడీపీ నాయకులతోపాటు పదుల సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయస్థానంలో ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు కూటమి మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో మూడు స్థానాల్లోనూ ఎన్నికల పోరు సాధారణ ఎన్నికలను తలపించింది. సోమవారం జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌కు ఆయా జిల్లాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే, ఈ లెక్కింపు ప్రక్రియ రోజురోజంతా జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## రూ.255 కోట్లతో బీసీ మహిళలకు స్వయంఉపాధి

అమరావతిమార్చి 2( రిపబ్లిక్ న్యూస్) :
రాష్ట్రంలో స్వయం ఉపాధి పథకాల ద్వారా బీసీల అభివృద్ధికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల్లోనే మిగతా సంక్షేమ శాఖల కంటే ముందుగా స్వయం ఉపాధి పథకాలను ప్రారంభించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మహిళలకు ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా బీసీ మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ అందజేసి ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లబ్ధిదారులకు బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కేంద్రాలు ప్రారంభం కానున్నాయి.

## ఎస్ఐ శిక్షణ పూర్తి చేసుకున్న వెలుగోడు మండల మాధవరం గ్రామానికి చెందిన సతీష్



వెలుగోడు మార్చి 2 రిపబ్లిక్ న్యూస్
వెలుగోడు మండలం మాధవరం గ్రామానికి చెందిన మద్దెల సంజీవ్ కుమార్ కుమారుడు మద్దెల సతీష్ అనంతపురం పోలీస్ శిక్షణ కళాశాలలో ప్రాథమిక శిక్షణను పూర్తిచేసుకుని సత్యసాయి జిల్లాకు కేటాయించడం పట్ల బంధుమిత్రులు తమ హర్షాన్ని వ్యక్తపరిచారు.

### దేవనకొండ ఎమ్మార్వో కార్యాలయంలో

## ఆర్‌టిఐ బోర్డు గల్లంతు

**ప్రజాస్వామ్య హక్కులను పక్కనపెట్టిన అధికారుల నిర్లక్ష్యం...**




దేవనకొండ మార్చి 02 (రిపబ్లిక్ న్యూస్) : దేవనకొండ ఎమ్మార్వో కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ఆర్‌టిఐ బోర్డు కనిపించకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్నిరేపుతోంది. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఈ బోర్డు ఉండడం తప్పనిసరి. ఇందులో సమాచార అధికారి వివరాలు, ఆర్‌టిఐ దరఖాస్తు విధానం, ఫీజు వివరాలు ఉండాలి. కానీ, దేవనకొండ ఎమ్మార్వో కార్యాలయంలో ఈ బోర్డు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతోంది.ఆర్‌టిఐ చట్టం పౌరులకు ప్రభుత్వ పనితీరుపై పారదర్శకత కల్పించే శక్తివంతమైన ఆయుధం. అయితే, ముఖ్యమైన సమాచారం తెలియజేయాల్సిన బోర్డే లేకపోతే, ప్రజలు తమ హక్కులను ఎలా వినియోగించుకోవాలనే ప్రశ్న ఎదురవుతోంది. స్థానికులు "మా సమస్యలను ఎవరికీ చెప్పుకోవాలి?" అని నిలదీస్తున్నారు.కొంతమంది కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరికొందరు ఆర్‌టిఐ చట్టం ప్రకారం అధికారికంగా దరఖాస్తు చేసి, ఈ నిర్లక్ష్యం వెనుక ఉన్న కారణాలను తెలుసుకోవాలని భావిస్తున్నారు. తక్షణమే ఆర్‌టిఐ బోర్డును ఏర్పాటు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి!ద

## విద్యా ప్రదాత, విద్యావేత్త రాయసం రత్న స్వామి మృతి.



వెలుగోడు మార్చి 2 రిపబ్లిక్ న్యూస్ విద్యా ప్రదాత, విద్యావేత్త, బహు ప్రజ్ఞాశాలి, ఎస్ ఎన్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల ల కరస్పాండెంట్ ,ప్రిన్సిపల్ గా, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐటిఐ, ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ వృద్ధాశ్రమం స్థాపిత విద్యా కెరటం రాయసం రత్న స్వామి ఆదివారం నాడు మృతి చెందారు. నేడు వేలమంది ఆయన శిష్య బృందం దేశ విదేశాల్లో అనేక ఉన్నతమైన పదవుల్లో ఉన్నారంటే ఆయన అందించిన విద్యా అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఆయన మృతికి వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, సభ్యులు.ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చి నివాళులర్పించారు.

## డాక్టర్ బత్తుల సంజీవరాయుడు కు జాతీయ అత్యున్నత గౌరవం




పాములపాడు , మార్చి 2 , రిపబ్లిక్ న్యూస్ బీ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డును మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ , శ్రీశైల దేవస్థానం మరియు శ్రీ సాయి నాట్యాంజలి ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సంయుక్తంగా శ్రీశైలంలో శ్రీ మల్లికార్జున భ్రమరాంబికా దేవి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ శ్రీ మహా శివ జాతీయ అవార్డుతో బీసీల జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవనాయుడును డైరెక్టర్ డాక్టర్ పల్లం శెట్టి సురేష్ ఎంగేజ్మెంట్ గుప్తా ప్రధానం చేశారు.
%ణతీ%. బత్తుల సంజీవ రాయుడు గత 40 సంవత్సరముల నుండి గ్రామీణ అభివృద్ధి , సాంఘిక సంక్షేమం, శిశు సంక్షేమం , మహిళా అభివృద్ధి , పర్యావరణ పరిరక్షణ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం, విద్యా , వైద్య జంతు సంక్షేమం, నీటి సంరక్షణ మొదలగు రంగాలలో అంకిత భావంతో విశేషమైన కృషి చేసినందుకు సేవారత్న జాతీయ అవార్డును ప్రధానం చేశారు . ఈయన జాతీయ బీసీల కార్యదర్శిగా, భారత ప్రభుత్వంలో ట్రాయ్ కాగ్ మెంబర్గా , టెలికం గ్రాంట్ సౌత్ ఇండియా కమిటీ మెంబర్గా, బిఎస్ఎన్ఎల్ ఏపీ స్టేట్ అడ్వైజర్ మెంబర్గా , జియో ఏపీ స్టేట్ అడ్వైజరీ నెంబర్ గా , వోడాఫోన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడ్వైజరి మెంబర్గా, టాటా సెల్ కంపెనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అడ్వైజర్ మెంబర్గా ప్రస్తుతం కొనసాగుతూ, బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు . 1991లో జిల్లా కలెక్టర్ అవార్డును , 1992లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి అవార్డు ,1997లో నిఖిల్ కువైతార జాతీయ అవార్డు, 2000 సంవత్సరంలో రాష్ట్రపతి అవార్డు , 2004 సంవత్సరంలో ప్యాప్సీ జాతీయ అవార్డు , 2017 వ సంవత్సరంలో ఇంటర్నేషనల్ పీస్ అవార్డు , 2022 సంవత్సరంలో గాంధీ పీస్ అవార్డు లతోపాటు ఇంకా ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు స్వీకరించారు. రాష్ట్రంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజా సంఘాలు , మహిళా సంఘాలు , యువజన సంఘాలు , రాజకీయ నాయకులు , పార్టీలు , ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## శ్రీలేఖ కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి :ఎస్ఎఫ్ఐ





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 2 (రిపబ్లిక్ న్యూస్)**
సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో సైన్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ సందర్భంగా ఏడుగురు విద్యార్థినిలపైన చెట్టు పడడంతో ఈరోజు ఉదయం శ్రీలేఖ విద్యార్థిని చనిపోయిందనీ సమాచారం రాగానే వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ లో మార్చేది దగ్గరికి వెళ్లి విద్యార్థిని మృతదేహాన్ని చూసి చాలా బాధాకరమని వాళ్ల కుటుంబానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా రంగప్ప మాట్లాడుతూ శ్రీలేఖ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అలాగే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పురతనంగా కాకుండా పాతబడిన భావనలు, బలహీనమైన చెట్లను తొలగించి కొత్తవి నిర్మించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని చెప్పటం జరిగింది. అదేవిధంగా ఇలాంటి సంఘటనలు ఎక్కడ పునరావతం కాకుండా జిల్లా మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అబుబక్కర్ సాయి ఉదయ్ ఎవరు పి ఎస్ ఎన్ జిల్లా కన్వీనర్ అమర్ బాబు నగర ఉపాధ్యక్షులు మల్లేష్ ఆర్యన్ నాయకులు ఆదిత్య పాల్గొన్నారు.

## రెడీమేడ్ వ్యాపారస్థులను ప్రోత్సహించండి

### - రెడీమేడ్ షాపుల యజమానులు



**నంద్యాల మార్చి 2 (రిపబ్లిక్ న్యూస్) :**రెడీమేడ్ షాపుల అద్దెలు తగ్గించి వ్యాపారస్థులను ఆదుకొని స్థానిక వ్యాపారస్థులను బ్రతికించండని రెడీమేడ్ షాపుల యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు గద్వాల నరసింహరాజు, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి శేఖరప్ప, కోశాధికారి జోరావర్ సింగ్, కమిటీ సభ్యులు వినయ్, సత్యం రెడ్డి, ఆదినారాయణ, రియాజ్ స్థానిక రెడీమేడ్ వ్యాపారస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపింగ్ మాల్స్, ఆన్ లైన్ వ్యాపారాల వల్ల మా వ్యాపారాలు బాగా దెబ్బ తింటున్నాయని, షాపుల బాడుగలు కూడా రావడం లేదని, దయచేసి ప్రజలు స్థానిక వ్యాపారస్థులను ప్రోత్సహించాలని వారు కోరారు. కరోనా సమయంలో కరొనాకు లెక్క చేయకుండా పండుగలకు, పెళ్లిళ్లకు షాపులు తెరిచి బట్టలు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. దాదాపు 40, 50 రెడీమేడ్ షాపులు వ్యాపారాలు జరగక మూత పడే పరిస్థితి వచ్చిందని, కావున స్థానిక ప్రజలు, వినియోగదారులు రెడీమేడ్ షాపులను ఆదరించాలని వారు కోరారు. తక్కువ ధరకు నాణ్యత గల బట్టలను తెచ్చి విక్రయిస్తున్నామని వివరించారు. భవన యజమానులు షాపుల బాడుగలను మంచి మనసుతో తగ్గించాలని వారు కోరారు. నంద్యాల వినియోగదారులు తమను ఆదరించాలని పేర్కొన్నారు. అలాగే స్థానిక మంత్రి ఎన్ఎండి ఫరూక్ తమకు సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని అలాగే ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పేదల పట్ల శ్రద్ధ వహిస్తున్న డాక్టర్. శంకర్ శర్మ



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 02 (రిపబ్లిక్ న్యూస్):** వృద్ధులు ఎండకాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ సూచించారు. నగరంలోని గాయత్రీ ఎస్టేట్ లో ఉన్న సాయి గురుదత్త పాలీక్లినిక్ లో పేద వృద్ధ మహిళలకు డాక్టర్ శంకర్ శర్మ ఆధ్వర్యంలో గోడుగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ఈసంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారని అందువల్ల ఎండలకు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు ఉదయం పదకొండు గంటల తర్వాత బయటకు రాకుడదని తెలిపారు. బయటకు వెళ్లిన చెప్పులు, గొడుగు తప్పని సరిగా ఉపయోగించాలని కోరారు. పేద వృద్ధులకు తన వంతు సహయంగా వారికి చెప్పులు, గొడుగులు అందించానని తెలిపారు. ధనవంతులు పేదవారికి సహాయం చేయాలని కోరారు.వేసవి కాలంలో ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని మంచి నీరు ఎక్కువగా తీసుకోవాలన్నారు. చిన్నారులు, వృద్ధులు చన్నీటితో స్నానం చేసి, మంచి నీళ్లు, మజ్జిగ ఎక్కువగా త్రాగాలని సూచించారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి





నంద్యాల క్రైం, మార్చి 2, (రిపబ్లిక్ న్యూస్): జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆదివారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## సీనియర్ పాత్రికేయుడు నరేష్ యాదవ్ మృతి బాధాకరం

**ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ( యు జె ఎఫ్ )**



కర్నూలు ప్రతినిధి మార్చి 02( రిపబ్లిక్ న్యూస్) సీనియర్ పాత్రికేయుడు నరేష్ యాదవ్ (49) ఆదివారం గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ( యు జె ఎఫ్ ) అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, చిన్న రామాంజనేయులు, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, కోశాధికారి యు సూ ఫ్ ఖాన్, నగర కార్యదర్శి మునిస్వామి అధ్యక్షులు నాగేంద్ర కోశాధికార రాజశేఖర్, అల్లూరు మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు లోకేష్, మధులు, ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ ఒక ప్రకటన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన నరేష్ యాదవ్ 1995 నుండి వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు 1995లో ధర్మపీఠం వారం పత్రికలో మొదట విలేఖరిగా పనిచేశారు అటు తరువాత ఆంధ్రప్రభ, సూర్య పత్రికలో పనిచేశారు ప్రస్తుతం ఆయన సూర్య బెల్ పత్రికను స్థాపించి ఆ పత్రికకు ఎడిటర్ గా పనిచేస్తున్నారు. గత వారం రోజుల క్రితం ఆయనకు గుండెపోటు రావడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి చికిత్స కోసం తరలించగా దాదాపు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో పది రోజులు చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మృతి చెందారు ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ప్రస్తుతం కుమారులు బిటెక్ చదువుతున్నారు. పాత్రికేయ మిత్రుడు మరణ వార్త యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ( యు జె ఎఫ్ ) నాయకులను కలిచివేసింది జర్నలిస్ట్ లు విధి నిర్వహణలో చాలామంది గుండెపోతుతోమృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ కుటుంబ సంక్షేమ నిధిని ప్రవేశపెట్టాలని ఇలాంటి ఘటనలు జరిగితే నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.నరేష్ యాదవ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.. పాత్రికేయ మిత్రుని కుటుంబానికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ( యు జె ఎఫ్ ) అండగా ఉంటుందని తెలిపారు



# 15 కోట్లు గంగ పాలు



## నగర సుందరీకరణ పేరుతో భారీ ఖర్చు

## అడుగడుగునా నిర్వహణ లోపం

## నగరపాలక సంస్థ అధికారుల మాయాజాలం

**కర్నూలు బ్యూరో, మార్చి 2 ( రిపబ్లిక్ న్యూస్ ):**

కర్నూలు నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడం కోసం నగర పాలక సంస్థ అధికారులు వివిధ రకాల బొమ్మలు ఏర్పాటు చేసేందుకు భారీగా నిధులు ఖర్చు చేశారు. కొన్ని ప్రాతాలలో వారికి నచ్చిన పులి, జింక, పక్షులు, రైతు,జీరాఫీ, వంటి వివిధ రకాల బొమ్మలు ఏర్పాటు చేశారు. అయినా నగరంలో సుందరీకరణ అట కేక్కింది. నిర్వహణ లోపం కారణంగా దాదాపుగా రూ. 15 కోట్లకు పైగా నిధులు గంగ పాలయ్యాయని విమర్శలు వెళువెత్తుతున్నాయి. అడుగడున నిర్వహణ లోపం ఉందని అందుకే సక్రమంగా పనులు చేయలేక పోయారని ప్రజలు అంటున్నారు. నగరం అందంగా కనిపించడం కోసం పలు ప్రాంతాల్లో అధికారులు నగరం లో ఏర్పాటు చేసిన వివిధ రకాల బొమ్మలు అప్పుడే విరిగిపోయి కళా విహీనంగా మారి పోతున్న అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా మిన్నకుండి పోయారు. అయితే నగరంలో సుందరికరణ పనులు నాసిరికంగా ఉండడంతో చేసిన పనులు అప్పుడే పాడైపోయాయి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కోట్లు ఖర్చు చేసి నగరంలో గోడలపై బొమ్మలు వేయించారు. ప్రస్తుతం అవి మాయం అయ్యాయి. మరో అడుగు ముందుకు వేసి నగరం లోని ప్రధాన సెంటర్లలో
అందంగా కనిపించేందుకు ప్రత్యేకమైన బొమ్మలు తయారు చేయించి పెట్టారు. ఈ బొమ్మలు క్వాలిటీ లేకపోవడంతో పగుళ్లు వచ్చి విరిగిపోతున్నాయి. ఆ ప్రాంతాలు దీంతో మరింత దరిద్రంగా కనిపిస్తున్నాయి. క్యాలిటి చూడకుండా తగిన ప్రాధాన్యత ఇవ్వ నందుకు అంతే కాకుండా డబ్బులు సరిగ్గా ఖర్చు చేయకపోవడం వల్ల ఈ దుస్థితి పట్టిందని విమర్శలున్నాయి. బొమ్మలు విరిగి పగిలిపోతున్న ఏమాత్రం అధికారులు నగర పాలక సంస్థ పాలక వర్గం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నా ఎవరికీ కూడ చీమ కుట్టినట్టైనా లేదని ప్రజలు అంటున్నారు. నగరాన్ని అందంగా తీర్చి దిద్దడం కోసం ఎన్ని తిప్పలు పడుతున్న ఫలితం ఏ మాత్రం కనిపించడం లేదు. నగరం లో దాదాపు 6 లక్షల జనాభా ఉంది. జనాభా కు తగ్గ పార్కులు కూడా లేవు.



### నగరంలో సుందరీకరణ మాయం


నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడం కోసం చేసిన ప్రయత్నాలు ఏ మాత్రం ఫలితం కనిపించడం లేదు. పైగా సుందరీకరణ మాయం అయిపోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు.
నగరంలో కోట్లు ఖర్చు చేసి చేసిన పనులు అప్పుడే మాయమైపోతున్నాయి. నగరంలోని 52 వార్డులు ఉండగా 10 కోట్లకు పైగా ఖర్చు చేశారు. వివిధ ప్రాంతాల్లో సుందరి కరణ పేరుతో భారీగా విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేశారు. గోడలపై బొమ్మలు వేయడం బొమ్మలను నగరంలో ఏర్పాటు చేయడం కార్యక్రమాల కోసం చేసిన ఖర్చు వృధా అయింది. ఎవరికి ఉపయోగపడని ఈ బొమ్మల ఏర్పాటు కోసం కోట్లు ఖర్చు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ 10 సంవత్సరాల కాలంలో దాదాపు 15 కోట్లకు పైగానే సుందరీకరణ పేరుతో ఖర్చు చేశారు. నగరంలో ఎక్కడ చూసిన నగరం అంతా అద్వానంగా మారింది

### అక్షరమాల పేరుతో స్వాహ

నగరంలో తెలుగు అక్షర మాల
ఏర్పాటు చేయాలన్న తలంపుతో
5 రోడ్ల కూడలి , నగర పాలక ఎదురుగ గాయత్రి ఎస్టేట్ ఈ క్యాంపు, నగరపాలకసంస్థ సమీపంలోవద్దా అక్షరమాల ఏర్పాటు చేసేందుకు అధికారాలు భారీగానే నిధులు ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. ఇదే ప్రాంతాల్లో ఐలాండ్ లు ఏర్పాటు చేశారు. ఇవి కూడా నాసి రకంగా ఉన్న కారణంగా అప్పటికే పగిలిపోయాయి. కేవలం అక్షరమాల ఏర్పాటు చేసేందుకు 18 లక్షల పైగా అధికారులు ఖర్చు చేశారు. తర్వాత కొద్ది రోజులకే తెలుగు అక్షరమాల మాయమైనది. ఈ నిధులన్నీ బూడిదలో పోసిన పన్నీరుగా మారాయి. రాజ విహారు సెంటర్లో కొన్ని బొమ్మలు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్లో ఏర్పాటుచేసిన కార్మికుడు బొమ్మతో పాటు పెద్ద క్లాక్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ క్లాక్ పనిచేయడం లేదు. నిత్యం వందలాది వాహనాలు మంది తిరిగే ఇప్పుడు లేన విశ్వేశ్వరయ్య సర్కిల్ లో ప్రజలు అక్కడ నుండి వెళతారు. ఈ క్లాకును మరమతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. అయినా అధికారులు మరమత్తు చేయడం లేదు.

### రాష్టం లో ఎక్కడికి వెళ్ళాలన్న కర్నూలు మీదుగా వెళ్ళాలి

రాష్టం లోని ఏ జిల్లాకు వెళ్ళాలన్నా కర్నూలు మీదుగా నే వెళ్ళాలి. నిత్యం వందలాది మంది ప్రయానీకులు కర్నూలు మీదుగా వెళుతుంటారు. కర్నూలు దుస్థితి ని వాళ్లంతా చూస్తూనే ఉంటారు. ఒకప్పటి మొట్టమొదటి మాజీ రాజధాని కర్నూలు ఈ విషయం ఢిల్లీ గల్లీ వరకు తెలుసు. అలాంటిది నగరంలో విరిగిన బొమ్మలు ఇతర ప్రాంతాల వారికి దర్శనం ఇస్తూ ఉంటాయి. కర్నూలు సొగసు చూడ తరమా అనుకుని నవ్వుకుని తమ తమ ప్రాంతాలకు వెళుతూ ఉంటారు. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి విరిగిన బొమ్మలు బాగు చేయించాలని కోరుతున్నారు.



# విద్యార్థులకు సామాజిక బాధ్యత ఉందా....?

- విద్యార్థులలో మానవతా విలువలు మర్చిపోవాల్సిందేనా...?
- విద్యార్థులకు నైతిక విలువలు కలిగి ఉన్నాయా....?
- విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది ఎవరూ..?
- ఉపాధ్యాయులా..?
- తల్లిదండ్రులా......?
- ప్రభుత్వమా......?

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో**
**మార్చ్ 2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

విద్యార్థుల సామాజిక అవగాహన లోపం వల్ల ఇటు సమాజంపై అటు రక్త సంబంధాలపై ఏ మాత్రం అవగాహన లేకుండా ఇలా ప్రవర్తించాలో తెలియని అయోమయం స్థితిలో ఉన్న ఇప్పటి జనరేషన్ విద్యార్థులను చూస్తుంటే కొంతకాలం తర్వాత రక్త సంబంధాలు అనేవి క్రమానుసారంగా అంతరించి పోతాయి అనడానికి నిలువెత్తు నిదర్శనం ఇప్పటి చదువుకుంటున్న విద్యార్థుల లోకం. ఇప్పటి చదువుకుంటున్న విద్యార్థులలో నీతి నియమాలతో కూడిన మానవతా విలువలు కలిగిన సామాజిక స్పృహను, పెద్దలను గౌరవించడం , చిన్నవారితోనే స్నేహపూర్వకంగా ఉండటం , కలిగించే విద్యను అందించాలి. యువత అత్యధికంగా కలిగి ఉన్న దేశం మన దేశమే కాబట్టి యువత అత్యంత శక్తిగా ఎదగాలంటే తప్పనిసరిగా క్రమశిక్షణ అవసరం. అప్పుడే నా దేశం గొప్ప దేశంగా గర్వంగా చెప్పగలుగుతాము . అప్పుడు అన్ని రంగాల్లో భారతదేశం మొట్టమొదటి స్థానాన్ని కైవసం చేసుకుంటుంది.

### విద్యార్థులకు మానవతా విలువలు కలిగి ఉన్నాయా..?

అనేదానికి ముక్కు సూటిగా చెప్పాలంటే ఈ యొక్క సమాజంలో ఏ ఒక్క విద్యార్థికి మానవత విలువలు లేవని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఉన్నటువంటి దూకుడు తనం, స్వార్థం, ఎదుటివారిని చులకనగా చూడటం, పెద్దలను మర్యాదపూర్వకంగా గౌరవించకపోవడం, ఇలా చెప్పుకుంటూ పోతే ఒక వ్యక్తికి మరో వ్యక్తికి మధ్య ఉన్న సత్సంబంధాలు పూర్తిగా తెగిపోయాయని చెప్పవచ్చు.
ఈ రోజుల్లో 5జి స్పీడ్ తో దూసుకుపోతున్న దేశంలో ఇంటర్నెట్ ను ఉపయోగించుకుంటూ విద్యార్థులు తమ భవిష్యత్తుకు మంచి మార్గాల్లో అనేకమైన ఓ ఒత్తిళ్ళ లోగిళ్ళలో ఎన్నో తప్పటడుగులు వేస్తూ తమ ప్రాణాలనే ప్రాణంగా పెడుతున్నారు. అనేదానికి చాలా ఉదాహరణలు ఉన్నాయి. కాబట్టి విద్యార్థులు ముఖ్యంగా సామాజిక స్పృహ తోటి వారితో ఎలా మెరుగాలి



అల్లం సాయికిరణ్ రెడ్డి ,సీనియర్ జర్నలిస్ట్

అని తెలుసుకుంటే అన్ని తనంతట తానే నేర్చుకోగలుగుతాడు. సమాజానికి ఒక కేంద్రబిందువుగా ఒక వ్యక్తి నుండి శక్తిగా ఎదుగుతాడు అనడంలో ఎంతోమంది ఉదాహరణలు ఉన్నాయి .
విద్యార్థుల్లో నైతిక విలువలు ఉన్నాయా అనే అంశంపై మాట్లాడాలంటే ఈ రోజుల్లో నైతిక విలువలు పూర్తిగా సన్న గిల్లుతున్నాయి అనడానికి చాలా ఉదాహరణలు ఉన్నాయి. ప్రతి విద్యార్థికి ఒక స్మార్ట్ ఫోన్ తప్పనిసరి వస్తువు అయిపోయింది. విద్యార్థులు తమ స్మార్ట్ ఫోన్లలో అశ్లీలదృశ్యాలు చూస్తూ, మత్తు పానీయాలకు బానిసలు అవుతూ, సోమరులుగా పనిచేతకాక ,ఏ పని చేయాలో తోచక ఎంతో మంది విద్యార్థులు రోడ్లమీద దర్శనమిస్తున్నారు. మరి ఇలాంటి విద్యార్థులకు మార్గదర్శకాలు చూపాల్సింది ఎవరు...!.?

### సమాజం మీద అవగాహన లేకపోవడం చాలా దురదృష్టకరం.. !

ఇంతసేపు విద్యార్థులు తమ స్వార్థం కోసమే తప్ప, సామాజిక కోసం పట్టించుకునే సమయము, తీరిక అసలు లేదంటే ఎంత సామాజిక అవగాహన ఉందో అర్థమవుతుంది.విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సింది ఎవరు. ...! విద్యార్థుల చక్కని బంగారు భవిష్యత్తును అందాకారం చేస్తుంది ముమ్మాటికి తల్లిదండ్రుల పెంపకమే...!
ఎందుకంటే తల్లిదండ్రులు తమబిడ్డలను అల్లారుముద్దుగా, ఏ కష్టం బాధ తెలియనీయకుండా, బాధ్యత రహితంగా పెంచుతున్నారో మన కళ్ళ ముందు ఎన్నో దర్శనాలు చేస్తున్నాం. తల్లిదండ్రులు పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు కోసం రాత్రి బవల్లు కష్టపడతారు కానీ పిల్లల యొక్క మంచి చెడులు అరచుకోవడానికి తీరిక ఉండదు. కాబట్టి పిల్లలకు ఎటువంటి కట్టుబాట్లు చెప్పకుండా వాళ్లను ఇష్టానుసారంగా పెంచడం వల్ల చివరికి ఏమవుతాడో..?ఎలా పెరుగుతాడో.....?

### సమాజానికి ఇలాంటి పని చేస్తాడో...?

ఎలాంటి సమస్య తెస్తాడో..?. తెలియని పరిస్థితి..! తల్లిదండ్రులు ఇప్పటికైనా మారి తమ యొక్క పిల్లల భవిష్యత్తు కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం ఈ సమాజ శ్రేయస్సుకోసం ఎంతైనా ఉంది. ఇలాంటి పిల్లలను ఉపాధ్యాయులు , గుర్తించి విద్యార్థుల యొక్క శైలిలో మార్పు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సరైన మార్గనిర్దేశకాలు చేస్తూ, అతనికి దిశా నిర్దేశించడంలో ఒక ఒక మంచి విద్యార్థిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయునిపై ఎంతైనా ఉంది . ముఖ్యంగా ప్రభుత్వం కూడా ఇలాంటి విద్యార్థులకు చొరవ తీసుకొని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మానసికంగా ఒత్తిళ్లకు గురైన వాళ్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇప్పించి తగిన శ్రద్ధ చూపించాలి. విద్యార్థులను మత్తు పానీయాలు నుండి అశ్లీల ప్రపంచం నుండి మెల్లమెల్లగా దూరం చేస్తూ,విద్యార్థుల యొక్క సృజనాత్మకతను వెలికితీయటంలో ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాల్సిందిగా కోరుతున్నాను